StudySite.org StudySite.org

# గ్రూప్-1 ప్రిలిమినరీ ఎగ్జామ్
# జనరల్ స్టడీస్
## Held on: 2002

1. తూర్పు తైమూరు ఈ మధ్య స్వతంత్ర రాజ్యమయింది. అంతకు పూర్వం తూర్పు తైమూరు ఎవరి ఆధీనంలో ఉంది?
   1) డచ్  2) పోర్చుగీసు
   3) ఫ్రెంచ్  4) స్పానిష్

2. ఈ మధ్య భారత రైల్వే ఏయే నగరాలు ప్రధాన కార్యస్థానాలుగా రెండు రైల్వే జోన్లు ప్రారంభించింది?
   1) నాగపూర్ మరియు సిమ్లా
   2) ఝాన్సీ మరియు జోధ్‌పూర్
   3) భువనేశ్వర్ మరియు నాగర్‌కోయిల్
   4) జైపూర్ మరియు హాజీపూర్

3. గిరీష్ కర్నాడ్ నాటకం 'బలి' ఇంగ్లీషు భాషలో (ది సాక్రిఫైస్)ఈ మధ్యనే ఇంగ్లండ్‌లోని లైసెస్టర్‌లో హెమార్కెట్ థియేటర్‌లో ప్రప్రథమంగా ప్రదర్శించబడింది. ఈ నాటకానికి దర్శకత్వం వహించినదెవరు?
   1) నసీరుద్దీన్ షా  2) గారీ టైలర్
   3) నోనా షెపర్డ్  4) గిరీష్ కర్నాడ్

4. డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాంతో పాటు క్యాప్టన్ లక్ష్మీ సెహగల్ భారత రాష్ట్రపతి పదవికి పోటీ చేశారు. ఆమె మాతృభాష ఏది?
   1) తమిళం, మళయాళం  2) తెలుగు
   3) కన్నడ  4) పంజాబీ

5. ఫ్రెంచి ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకమైన "కావెలియర్ ది ఆర్డర్ నేషనల్ ది మెరిట్" అనే పురస్కారాన్ని ఈ మధ్యనే డాక్టర్ డి. బాలసుబ్రమణ్యన్‌కు ప్రదానం చేసింది. ఈ క్రింది వానిలో బాలసుబ్రమణ్యంకు సంబంధం చని విషయం ఏది?
   1) ఆయన ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రి డైరెక్టర్
   2) ఆయన పద్మశ్రీ పురస్కార గ్రహీత
   3) ఆయన హైదరాబాద్‌లోని సి.సి.బి.ఎమ్. డైరెక్టర్‌గా పనిచేశారు.
   4) బ్రిటీష్ రాణి ఇప్పటికే ఆయనకు ఒ.బి.ఇ. పురస్కారం ప్రసాదించింది.

**6 మరియు 7 ప్రశ్నలు యత్నించుటకు నిర్దేశాలు:**
**ఈ క్రింది విషయాన్ని పరిగణించి, 6 మరియు 7 ప్రశ్నలకు సమాధానాలు కనుగొనుము.**




ఒక పాఠశాలలో వందమంది విద్యార్థులు, అంతే సంఖ్యలో లాకర్లు ఉన్నాయి. పాఠశాలలో ప్రథమంగా ప్రవేశించే విద్యార్థి లాకర్లన్నిటి తలుపులు తెరుస్తారు. రెండో విద్యార్థి పాఠశాలలో ప్రవేశించి ప్రతి రెండవ లాకర్ తలుపు మూస్తాడు. పాఠశాలలో ప్రవేశించిన మూడవ విద్యార్థి ప్రతి మూడవ లాకర్ తలుపును మూసివుంటే తెరిచి, తెరిచివుంటే మూస్తాడు. పాఠశాలలో ప్రవేశించిన నాలుగవ విద్యార్థి ప్రతి నాలుగవ లాకర్ తలుపును మూసివుంటే తెరుస్తాడు. అలాగే ఇదే వరుసలో మొత్తం వందమంది విద్యార్థులు ఇదే పద్ధతిలో చేస్తూ పోతారు.

6. చిట్టచివరకు వచ్చే సరికి ఈ క్రింది లాకర్ తలుపుల్లో ఏది తెరవబడి ఉంటుంది?
   1) 80వ లాకర్  2) 81వ లాకర్
   3) 83వ లాకర్  4) 84వ లాకర్

7. ఈ క్రిందివానిలో మూసుకుని ఉండే లాకర్ తలుపు ఏది?
   1) మొదటి లాకర్ తలుపు
   2) 81వ లాకర్ తలుపు
   3) 21వ లాకర్ తలుపు
   4) పైవాటిలో ఏదీకాదు

8. ఒక నిర్దిష్టమైన సంకేతభాషలో sa re ga ma అంటే "Island of the dead" అని అర్థం. ga pa re dha అంటే "the end of time" అని అర్థం. అలాంటప్పుడు ఈ క్రిందివానిలో ఏది అదే సంకేతభాషలో "time of the Jackal" అని అర్థాన్నివ్వగలదు?
   1) sur ga re pa  2) ga sur pa ma
   3) re ga sur dha  4) ga re dha ma

9. ఒకవేళ pov అనేది "monkey" కి, ga pur do ma అనేది "the jackal is dead"కి రహస్య సంకేత భాష ఐనట్లైనచో "the monkey is dead"కి సంకేత భాష ఏది?
   1) ga sur ma pov
   2) ga do pov ma
   3) suir do go pov
   4) నిర్ధారించడం సాధ్యపడదు.

10. ఈ క్రిందివానిలో స్వస్తిక్ చిహ్నం ఏది?
   1)   2) 
   3)   4) 



StudySite.org StudySite.org

StudySite.org StudySite.org

11. ఈ క్రింది వానిలో భిన్నమైనదేదో కనుగొనుము.

1) FJQP 2) CGON
3) HLTS 4) LPXW

12. ఒకవేళ – భాగాహారానికి, + హెచ్చవేతకు, ÷ తీసివేతకు, × కూడికకు గుర్తులైనట్లయితేఈ క్రిందివానిలో ఏది సరి అయినది?

1) 4×5÷9–3+4=18
2) 4÷5+9×3–4=17
3) 4÷5×9–3+4=11
4) 4×5÷9–3÷4=15

13. ఈ క్రింద పేర్కొన్న మాటలు నిఘంటువులో ఏ వరుసలో కనిపిస్తాయి?

A. Re point B. Reptile
C. Repent D. Reupte
E. Report

1) E,D,A,C,B 2) C,A,E,B,D
3) C,E,A,B,D 4) E,A,D,C,B

14. CAT విలువ 24 మరియు DOG 26 ఐనట్లైతే, PIG విలువ ఎంతై ఉంటుంది?

1) 37 2) 25
3) 29 4) 32

15. ఒక నిర్దిష్టమైన సంకేత భాషలో MISTAKEను 4356127గా పేర్కొన్నచో, STEAMను అదే భాషలో ఎలా పేర్కొంటారు?

1) 13457 2) 75614
3) 65741 4) 56714

16. ఒక జంతు ప్రదర్శనశాలలో జింకలు, నెమళ్లు ఉన్నాయి. తలలు మొత్తం 80, వాటి కాళ్ళు మొత్తం 200 ఉన్నాయి. జంతు ప్రదర్శన శాలలోని నెమళ్ళు ఎన్ని?

1) 60 2) 20
3) 50 4) 30

17. అమోల్ ఉత్తరాభిముఖుడై నిలబడివున్నాడు. అదే స్థితిలో నేరుగ పది కిలోమీటర్లు నడిచి, ఎడమవైపుకు తిరిగి మరో పది కిలోమీటర్లు నడిచి, కుడివైపుకు తిరిగి ఐదు కిలోమీటర్లు నడిచి, చివరగా ఎడమవైపు తిరిగి పదిహేను కిలోమీటర్లు నడిచి ఉద్యానవనం చేరుకుంటాడు. ఇప్పుడు అతను ఏ దిక్కుకు అభిముఖంగా నిలబడి వుంటాడు?

1) తూర్పు 2) పడమర
3) ఉత్తరం 4) దక్షిణం

18. ఈ కింది వానిలో ప్రశ్నార్థకం స్థానంలో ఉండవలసిన అక్షరం ఏది?

C/G M/R D/J O/?

1) V 2) S
3) T 4) M

19. ఈ క్రింద పేర్కొన్న దీర్ఘమైన అక్షరమాలలో 'B' చేత అనుసరింప బడుతూ 'Z' ను ముందు కలిగివున్న 'A' లు ఎన్ని ఉన్నాయి?

ZABAZABAZBZBAZBZAB

1) మూడు 2) సున్న
3) ఒకటి 4) రెండు

**ఈ క్రింది విషయాన్ని పరిశీలించి 20 నుండి 22 ప్రశ్నలకు సమాధానాలు కనుగొనుము.**

రామ్, రహీం కన్నా వేగంగా పరుగెత్తుతాడు కాని జైన్ కన్నా మందకొడిగా పరుగెత్తే పీటర్ కన్నా వేగంగా పరుగెత్తలేడు.

20. అత్యంత వేగంగా పరుగెత్తేవాడు ఎవడు?

1) జైన్ 2) పీటర్
3) రామ్ 4) రహీం


21. అతి నెమ్మదిగా పరుగెత్తేవాడు ఎవడు?

1) జైన్ 2) పీటర్
3) రామ్ 4) రహీం

22. పరుగు పోటీలో రెండవ స్థానంలో ఎవరు నిలుస్తారు?

1) జైన్ 2) పీటర్
3) రామ్ 4) రహీం

23. ఈ క్రింది చక్రంలోని ఖాళీ గదిలో ఉండవలసిన అక్షరం ఏది?




1) T 2) N
3) K 4) Y

24. 'ASTOUNDER' అనే మాటనుంచి అక్షర వరుసక్రమానికి భంగం కలిగించకుండా, ఒక అక్షరాన్ని మారు వాడి ఎన్ని స్వతంత్ర పదాలను సృష్టించవచ్చును?

1) ఒక్కటి కూడా సృష్టించలేము
2) రెండు
3) మూడు
4) నాలుగు

25. సీసాన్ని కర్రగానూ, కర్రను పాళీగానూ, పాళీని సూదిగానూ, సూదిని తాడుగానూ, తాడును దారంగానూ భావిస్తే కలంలో దేనిని బిగిస్తే మనకు రాయటానికి వీలవుతుంది?

1) కర్రను 2) పాళీని
3) సూదిని 4) దారాన్ని

26. A, B, C, D, E, F అనే ఆరుగురు వ్యక్తులు వృత్తాకారంలో నిలబడివున్నారు. B అనేవాడు F కు C కి మధ్యన ఉన్నాడు. A అనేవాడు E కి D కి మధ్యన ఉన్నాడు. F అనేవాడు D కి ఎడమవైపున ఉన్నాడు. A మరియు F మధ్యనున్న వాడెవరు?

1) B 2) C
3) D 4) E

27. ఒక వ్యక్తి తన సోదరునికి RTDFMOCELN NPSUGIDFQS RTNPNPMO అని తంతి పంపాడు. దీని అర్థం 'SEND MOTHER SOON' అని. మర్నాడు అతనికి

StudySite.org



StudySite.org StudySite.org

StudySite.org StudySite.org

తన సోదరుడి దగ్గరనుండి తంతి వచ్చింది ఇలా :
LNNPSUGIDFQS HJRT HJKMKM
దీని అర్థం ఏమిటి?
1) Mother is arriving
2) Mother cannot come
3) Mother is ill
4) Mother not here

28. ఒక కుటుంబంలో ఒక అమ్మమ్మ, తల్లి, తండ్రి, నలుగురు కొడుకులు మరియు వారి భార్యలు; ఒక్కొక్క కొడుక్కి ఒక్కొక్క కొడుకు, ఇద్దరిద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబంలోని ఆడవారి సంఖ్య ఎంత?
1) 14 2) 16
3) 12 4) 24

ఈ క్రింది వ్యాఖ్యను చదివి 29 మరియు 30వ ప్రశ్నలకు సమాధానములు కనుగొనండి:
అమిత్ రాహుల్‌కు కుమారుడు. రాహుల్‌కు సోదరియైన సారికకు సోనీ అనే ఒక కొడుకు, రీటా అనే ఒక కూతురు ఉన్నారు. రాజా సోనూకు మేనమామ.

29. అమిత్‌కు సోనూతో గల చుట్టరికం ఎలాంటిది?
1) మేనల్లుడు 2) కజిన్ (సోదరుడు)
3) మేనమామ 4) ఏ సంబంధం లేదు

30. రాజాకు రీటా ఏమవుతుంది?
1) సోదరి 2) కూతురు
3) మేనకోడలు 4) ఏ సంబంధం లేదు

31. 1907–1919 మధ్య కాలంవరకు తీవ్రజాతీయతాభావం పెల్లుబికిన కొన్ని ప్రాంతాలు ఈ క్రింద ఇవ్వబడినవి. వీటిలో అందుకు భిన్నమైన ప్రాంతం ఏదో కనుగొనుము.
1) బెంగాలు 2) పంజాబు
3) గుజరాత్ 4) మహారాష్ట్ర

32. ఈ క్రింది నగరాలలో అజాతశత్రువు స్థాపించిన నగరం ఏది?
1) ధాన్యకటకం 2) నలంద
3) పాటలీపుత్ర 4) లుంబిని

33. సర్ ఎడ్విన్ లుట్యెన్స్ ఏ నగరానికి వాస్తు శిల్పి?
1) చండీఘర్ 2) ఢిల్లీ
3) కలకత్తా 4) లాహోర్

34. భారతదేశంలో హత్యకు గురియై చనిపోయిన ఒకే ఒక గవర్నరు జనరల్ వైస్రాయి ఎవరు?
1) వెల్లస్లీ ప్రభువు 2) క్లైవ్ ప్రభువు
3) మేయో ప్రభువు 4) మింటో ప్రభువు

35. దేవేంద్రనాథ్ టాగోర్ దేనిని స్థాపించాడు?
1) యుగంతర్
2) అనుశీలన్ సమితి
3) బ్రిటీష్ ఇండియన్ అసోసియేషన్
4) బ్రహ్మసమాజం

36. ఈ క్రింది వానిలో హర్షుడు రచించిన గ్రంథం ఏది?
1) నాగానందం 2) లీలావతి
3) నలచరిత్రం 4) నైషధీయం

37. శ్రీ ఎన్.ఎమ్. జోషి 1920లో స్థాపించిన సంస్థ
1) AITUC 2) INTUC
3) CITU 4) హిందు మజ్దూర్ సంఘ్

38. బ్రిటీష్ ఇండియా విద్యా విషయానికి సంబంధించిన అతి ముఖ్యమైన వివరణ పత్రం ఈ క్రింది వానిలో ఏది?
1) హంటర్ కమిషన్ రిపోర్టు
2) చార్లెస్ వుడ్స్ డిస్పాచ్
3) మెకాలే మినిట్
4) సార్జెంట్ ప్రణాళిక

39. ప్రపంచ ప్రఖ్యాతి గాంచి, చారిత్రక ప్రాధాన్యత సంతరించుకున్న దక్షిణ భారత దేశపు కంచు నటరాజ విగ్రహాలు ఎవరి కాలంలో అభివృద్ధి చెంది వర్థిల్లాయి?
1) పాండ్యులు 2) చేరులు
3) పల్లవులు 4) చోళులు

40. కుతుబుద్దీన్ ఐబక్ దేని స్థాపకుడు?
1) భారతదేశంలో మొగలు వంశం
2) భారతదేశంలో బానిస వంశం
3) భారతదేశంలో ఖిల్జీ వంశం
4) సయ్యద్ వంశం

41. క్రీ.శ. 1498లో వాస్కోడిగామా ఈ క్రింది ఏ నౌకాశ్రయ పట్టణంలో తొలుతగా దిగాడు?
1) క్వైలోన్ 2) కొచ్చిన్
3) కాలికట్ 4) సూరత్

42. క్రీ.పూ. 327లో అలెగ్జాండర్ పోరస్‌ను ఏ యుద్ధంలో ఓడించాడు?
1) సట్లెజ్ యుద్ధం 2) హైడాస్పెస్ యుద్ధం
3) నికతార్ యుద్ధం 4) సింధ్ యుద్ధం

43. జహంగీర్ చక్రవర్తి దర్బారుకు సర్ థామస్ రోను రాయబారిగా పంపినది ఎవరు?
1) చార్లెస్ రాజు–2 2) జేమ్స్ రాజు–1
3) లూయీ–14 4) ఎలిజబెత్ రాణి–1

44. భిన్నమైన వారిని కనుగొనుము.
1) మెగస్తనీస్ 2) ఫాహియాన్
3) ఇత్సింగ్ 4) హుయాన్–త్సాంగ్

45. ఈ క్రింది వారిలో ఎవరికి 'సరళాబెన్' అని మహాత్మాగాంధీ పేరు పెట్టారు?
1) మెడం కామా
2) రాజకుమారి అమృత్ కౌర్
3) కేథరిన్ మేరీ హీల్‌మన్
4) మాడలీన్ స్లేడి



StudySite.org StudySite.org

StudySite.org
StudySite.org

46. నవంబరు 2002లో సంభవించబోయే లియోనిడ్ తుఫాను ఎవరిని అమితంగా ఆకర్షించింది?
1) ఖగోళ శాస్త్రజ్ఞులు
2) సాగర్ విజ్ఞాన శాస్త్రజ్ఞులు
3) ఆర్థిక శాస్త్రవేత్తలు
4) జంతు శాస్త్రజ్ఞులు

47. థయామిన్ అశేష జనానికి ఎలా తెలుసు?
1) విటమిన్ 'బి' 1   2) ప్రొటీన్
3) వెనిగర్   4) ఈస్ట్

48. 'విశ్వాంతరాళ ధూళి' అంటే ఏమిటి?
1) చంద్రునిపై కనిపించే పదార్థం
2) సూర్యుని వల్ల జనించిన ధూళి
3) రోదసి నిండా వ్యాపించివున్న చిన్నచిన్న పదార్థపు ముక్కలు
4) నక్షత్ర రాసులలో కనిపించే ధూళి

49. నల్లమందు నుంచి లభించనిది ఈ క్రింది వానిలో ఏది?
1) మార్ఫీన్   2) హెరాయిన్
3) కొడేన్   4) కొకాయిన్

50. 14 క్యారెట్ల బంగారంలో బంగారం శాతం ఎంత ఉంటుంది?
1) 58 శాతం   2) 14 శాతం
3) 86 శాతం   4) 42 శాతం

51. ఈ క్రింది వానిలో దేనిని 'కృత్రిమ పట్టు' అని కూడా పిలుస్తారు?
1) పాలిమర్స్   2) రేయాను
3) గాజు ఉన్ని   4) అలోట్రపీ

52. నీటితో ఆర్పబడనిది ఈ క్రింది వానిలో ఏది?
1) ప్లాస్టిక్ మంటలు
2) చమురు మంటలు
3) పిడుగు పాటుతో లేచే మంటలు
4) వస్త్రాలు కాలిన మంటలు

53. సి.టి. స్కాన్‌లోని సి.టి. అంటే
1) కంప్యూటరైజ్డ్ ట్రాన్స్‌మిషన్
2) కంప్యూటరైజ్డ్ టోమోగ్రాఫ్
3) ఛార్‌డాక్స్ టెక్నిక్
4) కార్డియాక్ ట్రేసర్

54. ట్రిపుల్ యాంటిజెన్ అనేది?
1) టెటనస్, కోరింతదగ్గు, డిఫ్తీరియాను నివారించే వాక్సీన్
2) మలేరియా, టైఫాయిడ్, కాన్సర్ రాకుండా నివారించే వాక్సీన్
3) పోలియో, రాబీసు, హెపటైటిస్‌ను నివారించే వాక్సీను
4) టెటనస్, డిఫ్తీరియా, కోరింత దగ్గులను సృష్టించే వైరస్‌ల మిశ్రమం

55. ఫాదోమీటర్ దేనిని కొలిచే సాధన మంటే
1) ధ్వని ప్రయాణ కాలం
2) ధ్వని తీవ్రత
3) సముద్రపు లోతు
4) ధ్వని తరంగ ప్రవాహం

56. కేవలం గుర్తింపు పొందిన వైద్యనిపుణుల సిఫారసు మీద మాత్రమే విక్రయించబడే మందులు ఎలా వర్గీకరించబడ్డాయి?
1) $R_x$ మందులు
2) షెడ్యూల్–హెచ్ మందులు
3) విషం
4) జీవరక్షక ఔషధాలు

57. హెపటైటిస్ దేనితో సంబంధం కలిగిన జబ్బంటే?
1) గుండె మంట
2) కాలేయంలో మంట
3) మూత్ర పిండాలు
4) రక్తకణాలు చనిపోవటం

58. భారతదేశం సృష్టించిన క్షిపణుల్లో నౌకనుండి నౌకకు ప్రయోగించదగిన క్షిపణి ఈ క్రింది వానిలో ఏది?
1) అగ్ని   2) బ్రహ్మోస్
3) ధనుష్   4) ఆకాశ్

59. తేనెలో ఉండే అధిక భాగం
1) మాల్టోస్   2) ఫ్రక్టోస్
3) గ్లూకోస్   4) సుక్రోస్

60. డిసెంబరు 1999లో పంపబడిన రోదసీ (Space) నౌక డిస్కవరీని ఏ కార్యార్థం ప్రయోగించారు?
1) రోదసీలో గైరోస్కోపును అమర్చడానికి
2) హబుల్ టెలిస్కోపును అమర్చడానికి
3) నక్షత్రాల ఛాయాచిత్రాలను తీయటానికి
4) అంగారక గ్రహ ఛాయాచిత్రాలను తీయటానికి

61. మామిడి పండ్ల ఎగుమతిని ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ఈ మధ్యనే ఒక క్రొత్త ఎక్స్‌పోర్ట్ జోనును ఎక్కడ ఏర్పాటు చేశారు?
1) మహారాష్ట్ర   2) బీహారు
3) ఢిల్లీ   4) ఉత్తరప్రదేశ్

62. భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులకు ఈ క్రింది వానిలో దేనిని చేర్చారు?
1) పదోన్నతిలో షె.కు మరియు షె.తె. వారికి రిజర్వేషన్లు
2) బాల కార్మికుల రద్దు
3) 14 ఏళ్లు వచ్చేవరకు పిల్లలకు ఉచిత నిర్బంధ విద్య
4) ఎవరి ఇంటిపై వారు జాతీయ పతాకాన్ని

63. ఈ క్రింది వానిలో భారతదేశం నుండి ఎగుమతి కానిది ఏది?
1) తయారైన వస్తువులు
2) హస్తకళ వస్తువులు, వస్త్రములు
3) రత్నాలు
4) పాలు, పాల ఉత్పత్తులు

64. మే 3, 2002 ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన దానితో కలుపుకొని, బహుజన సమాజ పార్టీ నాయకురాలు మాయావతి ఎన్నిసార్లు ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసింది?
1) ఒకే ఒకసారి   2) రెండు సార్లు
3) మూడు సార్లు   4) నాలుగు సార్లు

StudySite.org



StudySite.org
StudySite.org

StudySite.org StudySite.org

65. 2002 నేషనల్ హ్యూమన్ డెవలప్‌మెంట్ రిపోర్టు ప్రకారం ఈ క్రింది వానిలో ఏ రాష్ట్రం అత్యున్నత జీవన సరళిని సాధించినట్లు తెలుస్తున్నది?
1) మహారాష్ట్ర 2) కేరళ
3) ఆంధ్రప్రదేశ్ 4) పశ్చిమ బెంగాల్

66. లోక్‌సభలో ఏప్రిల్ 30, 2002న ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన గుజరాత్‌పై అభిశంసన తీర్మానంపై ఓటింగ్‌లో పాల్గొనని రాజకీయ పార్టీ ఈ క్రింది వానిలో ఏది?
1) బహుజన సమాజ పార్టీ
2) తెలుగు దేశం పార్టీ
3) సమతా పార్టీ
4) ఆల్ ఇండియా అన్నా డి.ఎమ్.కె.

67. ఎనిమిదవ పంచవర్ష ప్రణాళికా కాలంలో వృద్ధి రేటు విపరీతంగా పెరిగి ఈ స్థాయికి చేరింది?
1) 6.7 శాతం 2) 8.0 శాతం
3) 9.0 శాతం 4) 7.6 శాతం

68. ఆదాయపు పన్ను రిటర్న్లు తప్పనిసరిగా సమర్పించేందుకు నిర్బంధించే వివిధ అంశాల నుండి 2002-2003 బడ్జెట్ నుండి ఏ అంశాన్ని తొలగించారు?
1) టెలిఫోన్
2) సెల్‌ఫోను
3) నిర్దిష్టమైన రుసుము చెల్లిస్తూ ఏదైనా క్లబ్బులో సభ్యత్వం
4) ఏదేనీ సభ్యత్వం

69. రాష్ట్రపతులుగా పనిచేసిన ఈ క్రింది వారిలో ఎవరు ఇండియన్ పోస్ట్ ఆఫీసెస్ బిల్లుపై సంతకం చేయనిరాకరించారు?
1) డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్
2) శ్రీ వి.వి. గిరి
3) డాక్టర్ జాకీర్ హుస్సేన్
4) శ్రీ ఆర్. వెంకటరామన్

70. లోక్‌సభలో ప్రప్రథమంగా ప్రతిపక్ష నాయకుని హోదాను పొందిన ఘనతను సాధించిన వారు ఈ క్రింది వారిలో ఎవరు?
1) ఎ.కె. గోపాలన్ 2) వై.బి. చవాన్
3) శ్యామ ప్రసాద్ ముఖర్జీ 4) ఇందిరాగాంధీ

71. అఖిల భారతీయ సర్వీసులకు నియామ కాలు చేసేది?
1) భారత రాష్ట్రపతి
2) నియామకాలు ఏ రాష్ట్రానికి చెందితే ఆ రాష్ట్రాల గవర్నర్లు
3) యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్
4) నియామకాలు ఏ రాష్ట్రానికి చెందితే ఆ రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమీషన్లు

72. పంచాయితీ రాజ్ వ్యవస్థల ప్రాతిపదికగా ప్రణాళికా వికేంద్రీకరణను సిఫారస్ చేసింది?
1) బల్వంతరాయ్ మెహతా కమిటీ
2) మహలనోబిస్ కమిటీ
3) అశోక్ మెహతా కమిటీ
4) గాడ్గిల్ కమిటీ

73. ఈ క్రింది జంటలలో సరిగ్గా కూర్చనిది ఏది?
1) బాంబే ప్లాన్ – జాన్ మథాయ్
2) పీపుల్స్ ప్లాన్ – ఎమ్. విశ్వేశ్వరయ్య
3) గాంధియన్ ప్లాన్ – శ్రీమన్నారాయన్
4) సెకండ్ ప్లాన్ – పి.సి. మహలనోబిస్

74. 2002-2001 ఆర్థిక సంవత్సరంలో పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ కోసం ఖర్చయిన సబ్సిడీ ఎంత?
1) 2,400 కోట్ల రూపాయలు
2) 4,000 కోట్ల రూపాయలు
3) 8,400 కోట్ల రూపాయలు
4) 8,100 కోట్ల రూపాయలు

75. భారతదేశంలో జాతీయాదాయాన్ని లెక్క కట్టేది?
1) ఇండియన్ స్టాండర్డ్స్ ఇన్‌స్టిట్యూట్
2) ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్
3) సెంట్రల్ స్టాటిస్టికల్ ఆర్గనైజేషన్
4) నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రిసెర్చ్

76. భారతదేశంలో రాజకీయాధికారానికి ముఖ్యాధారం ఏమిటి?
1) ప్రజలు
2) రాజ్యాంగం
3) పార్లమెంట్
4) పార్లమెంట్ మరియు రాష్ట్ర శాసన సభలు

77. భారత రాజ్యాంగంపై అత్యధిక ప్రభావాన్ని చూపినది ఈ క్రింది వానిలో ఏది?
1) 1935 భారత ప్రభుత్వ చట్టం
2) యు.ఎస్.ఎ. రాజ్యాంగం
3) బ్రిటిష్ రాజ్యాంగం
4) ఐక్యరాజ్యసమితి చార్టర్

78. భారత ప్రధాని విషయంలో ఈ క్రింది వానిలో ఏది సత్యం?
1) రాష్ట్రపతి ప్రధాన మంత్రిని నియమిస్తాడు
2) పార్లమెంట్ ప్రధానిని ఎన్నుకుంటుంది
3) ప్రధానిని లోక్‌సభ ఎన్నుకుంటుంది
4) ప్రధాని లోక్‌సభలో పార్లమెంటరీ పార్టీ నాయకునిగా పనిచేస్తారు

79. 1999లో జవహర్ రోజ్‌గార్ యోజనను ఎలా పునర్వ్యవస్థీకరించారంటే
1) జవహర్ సమృద్ధి యోజన
2) జవహర్ గ్రామ యోజన
3) గ్రామ సమృద్ధి యోజన
4) జవహర్ గ్రామ సమృద్ధి యోజన

80. సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకమును ఏ సంవత్సరంలో ప్రారంభించారు?
1) 1976 2) 1979
3) 1980 4) 1984

81. చంద్రగుప్త మౌర్యుడు నందరాజులపై చేసిన తిరుగుబాటు కథాంశంగా గలిగిన గ్రంథం ఈ క్రింది వానిలో ఏది?



StudySite.org StudySite.org

StudySite.org StudySite.org

1) కౌటిల్యుని అర్థశాస్త్రం
2) విశాఖదత్తుని ముద్రారాక్షసం
3) పతంజలి మహాభాష్యం
4) మెగస్తనీస్ ఇండిక

82. భారత దేశాన్ని పాలించిన మొఘులులు వాస్తవంగా ఎవరు?
1) తురుష్కులు 2) మంగోలులు
3) ఆఫ్ఘనులు 4) అరబ్బులు

83. 'పూర్వ మీమాంస'ను వ్యాఖ్యానించినవాడు జైమిని. 'ఉత్తర మీమాంస'ను వ్యాఖ్యానిం చినది ఎవరు?
1) పతంజలి 2) గౌతముడు
3) కపిలుగు 4) వ్యాసుడు

84. ఈ క్రింది వారిలో ఎవరిని 'మల్కిభరామ్' అని కూడా పిలుస్తారు?
1) ఇబ్రహిం కులీ కుతుబ్‌షా
2) నిజామ్-ఉల్-ముల్క్
3) అబుల్ హసన్
4) మహమ్మద్ కులీ కుతుబ్‌షా

85. కంచర్ల గోపన్న రచన ఈ క్రింది వానిలో ఏది?
1) సుమతీ శతకం 2) భాస్కర శతకం
3) దాశరథీ శతకం 4) వేమన శతకం

86. ఏ శాసనం ప్రకారం మొదటి బేత రాజు ప్రథమ కాకతీయ రాజు?
1) జునాగఢ్ శాసనం 2) ఘంటసాల శాసనం
3) కాజీపేట శాసనం 4) అమరావతి శాసనం

87. ఈ క్రింది కవులలో పెదకోమటి వేమారెడ్డి రాజ దర్బారును అలంకరించి నవారు ఎవరు?
1) బమ్మెర పోతనామాత్యుడు
2) శ్రీనాథ సార్వభౌముడు
3) తిక్కన సోమయాజి
4) వేములవాడ భీమకవి

88. ఈ క్రింద పేర్కొన్న గ్రంథాలలో దేనిలో వరంగల్లు నగర వర్ణన చాలా విశదంగా వివరించబడింది?
1) రాజశేఖర చరిత్రం 2) కళాపూర్ణోదయం
3) క్రీడాభిరామం 4) నీలాంబరి

89. నిజాం ఉల్ ముల్క్ స్థాపించినది?
1) కుతుబ్ షాహీ వంశాన్ని
2) ఆసఫ్ జాహీ వంశాన్ని
3) ఆదిల్ షాహీ వంశాన్ని
4) పైవి ఏవీ కావు

90. భారత స్వాతంత్రోద్యమ కాలంలో 'ఈళి ఛిజీ ఈరిలి' అనేది ఒక అత్యంత శక్తివంతమైన స్లోగన్. దీనిని సృష్టించినది ఎవరు?
1) గాంధీజీ 2) జవహర్‌లాల్ నెహ్రూ
3) బాలగంగాధర్ తిలక్ 4) సుభాష్ చంద్రబోస్

91. మనం ఎల్లప్పుడూ ఎందుకు చంద్రుని ఒకే ముఖాన్ని చూస్తూంటాం?
1) ఎందుకంటే అది భూమికన్నా చిన్నది కనుక
2) ఎందుకంటే అది దాని ఇరుసుపై భూమికి వ్యతిరేక దిశలో పరిభ్రమిస్తుంది కనుక
3) ఎందుకంటే అది భూమి చుట్టూ భ్రమించటానికి, తన ఇరుసుపై తన చుట్టూ తాను పరిభ్రమించటానికి పట్టే కాలం సమానం కనుక
4) ఎందుకంటే భూమి సూర్యుని చుట్టూ ఎంత వేగంగా తిరుగుతుందో, అది కూడా భూమి చుట్టూ అంతే వేగంగా తిరుగుతున్నది కనుక

92. ఈ క్రింది నగరాలలో ఏ నగరంలో సూర్యుని కిరణాలు నిట్టనిలువుగా భూమిపై ప్రసరించవు?
1) హైదరాబాద్ 2) ఢిల్లీ
3) కోల్‌కతా 4) ముంబై

93. భారత దేశపు స్థలాకృతీయ (Topographical) చిత్రపటాలను ఈ క్రింది వ్యవస్థలలో ఏ వ్యవస్థ తయారు చేస్తుంది?
1) జియొలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా
2) సర్వే ఆఫ్ ఇండియా
3) రక్షణ మంత్రిత్వ శాఖ
4) నేషనల్ అట్లాస్ అండ్ థీమాటిక్ మాపింగ్ ఆర్గనైజేషన్

94. స్థిర నివాసం లేకుండా ఎప్పుడూ వివిధ ప్రదేశాలు తిరుగుతూవుంటే జంగమ తెగ ఈ క్రింది వానిలో ఏది?
1) ఎస్కిమో 2) బోరో
3) పిగ్మీ 4) మసాయ్

95. ఒక బావిలో చమురు, వాయువు, నీరు (క్రింది నుండి పైకి) ఏ ఆరోహణ క్రమంలో పేర్చుకుని ఉంటాయి?
1) నీరు, చమురు, వాయువు
2) చమురు, వాయువు, నీరు
3) వాయువు, చమురు, నీరు
4) నీరు, వాయువు, చమురు

96. ఈ క్రింది వానిలో ఏది అత్యధిక లవణమయం?
1) డెడ్ సముద్రం
2) కాస్పియన్ సముద్రం
3) ఉటా సరస్సు
4) ఎర్ర సరస్సు

97. ఈ క్రింద పేర్కొన్న నగరాల సమూహాల్లో ఏ నగర సమూహంలో బి.హెచ్.ఇ.ఎల్. కర్మాగారాలు నెలకొని వున్నాయి?
1) భోపాల్, హైదరాబాద్, పింజోరు
2) హరిద్వార్, తిరుచిరాపల్లి, శ్రీనగర్
3) ఢిల్లీ, ముంబై, కోల్‌కత
4) భోపాల్, హైదరాబాద్, తిరుచిరాపల్లి

98. క్రింది వానిలో అత్యంత పొడవైన సముద్ర తీరం గల రాష్ట్రం ఏది?
1) ఆంధ్రప్రదేశ్ 2) కేరళ
3) మహారాష్ట్ర 4) ఒరిస్సా



StudySite.org StudySite.org

StudySite.org StudySite.org

99. ఈ క్రింది వానిలో ఖచ్చితంగా జత పర్చబడినది ఏది?
1) మేఘాలయా – కొహిమా
2) ఆంధ్రప్రదేశ్ – హైదరాబాద్
3) మిజోరాం – షిల్లాంగ్
4) త్రిపుర – ఇంఫాల్

100. ఈ క్రింది వానిలో ప్రపంచంలో కెల్లా అతిపెద్ద డెల్టా ఏది?
1) గంగా నది డెల్టా
2) నైలు నది డెల్టా
3) మిసిసిపి నది డెల్టా
4) అమెజాన్ నది డెల్టా

101. ప్రపంచంలోకెల్లా అతి ఎత్తైన ప్రదేశంలో గల విమానాశ్రయం ఏది?
1) ఖాట్మండు 2) లాసా
3) టెహరాన్ 4) తాష్కెంట్

102. ప్రపంచంలో అత్యధికంగా చేపలు దొరికే ప్రాంతాలు ఎక్కడ ఏర్పడతాయంటే?
1) ఉష్ణ ప్రవాహము, శీతల ప్రవాహములు కలియుచోట
2) ఖండపు, అంచు మహాసముద్రమును తాకుచోట
3) అడవా, సముద్రము కలియు చోట
4) పర్వతము, సముద్రము కలియుచోట

103. పొడవైన పింజ గల పత్తిని ప్రపంచం మొత్తంలో అత్యధికంగా పండించే దేశం ఈ క్రింది వానిలో ఏది?
1) చైనా 2) ఇండియా
3) ఈజిప్ట్ 4) యు.ఎస్.ఎ.

104. భారత దేశంలోని అతి ఎత్తైన పర్వత శిఖరం ఏది?
1) మౌంట్ ఎవరెస్ట్ 2) కాంచనగంగ
3) $K_2$ 4) కైలాస్

105. ఈ క్రింది నదులలోని ఏది హిమాలయాల కన్నా ముందే పుట్టింది?
1) గంగ 2) యమున
3) కోసి 4) బ్రహ్మపుత్ర

106. నల్లరేగడి ప్రాంతం మిక్కిలిగా గల రాష్ట్రం
1) అస్సాం 2) బీహార్
3) పంజాబ్ 4) మహారాష్ట్ర

107. 2001 జనాభా లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో స్త్రీ పురుషుల దామాషా ఎంత?
1) 927 2) 978
3) 950 4) 960

108. మధ్యధరా సముద్రంచే విడదీయబడిన రెండు ఖండాలు ఈ క్రింది వానిలో ఏవి?
1) ఆసియా మరియు ఐరోపా
2) ఐరోపా మరియు ఆఫ్రికా
3) ఉత్తర అమెరికా మరియు దక్షిణ అమెరికా
4) ఆసియా మరియు ఆఫ్రికా

109. కాగితపు గుజ్జు, కాగితం పరిశ్రమ అత్యధికంగా అభివృద్ధి చెందిన దేశం ఈ క్రింది వానిలో ఏది?
1) యు.ఎస్.ఎ. 2) సెంట్రల్ అమెరికా
3) కెనడా 4) మెక్సికో

110. 1991–2001 మధ్య ఆంధ్రప్రదేశ్‌లో జనాభా పెరుగుదల ఏ మేరకు క్షీణించింది?
1) 24 శాతం నుండి 21 శాతానికి
2) 21 శాతం నుండి 18 శాతానికి
3) 24 శాతం నుండి 13 శాతానికి
4) 18 శాతం నుండి 15 శాతానికి

111. రైతు బజార్ల పథకాన్ని ప్రవేశపెట్టిన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానం కలిగివుంది. ఈ క్రింది రాష్ట్రాలలో ఏ రాష్ట్రం ఆ పథకాన్ని ప్రథమంగా ప్రవేశపెట్టింది?
1) హర్యానా 2) పంజాబు
3) గుజరాత్ 4) కర్ణాటక

112. జాతీయ రహదారి నెంబర్ 1 ఏఏ నగరాలను కలుపుతుంది?
1) ఢిల్లీ–అమృత్‌సర్ 2) ఢిల్లీ–ఆగ్రా
3) ఢిల్లీ–కోల్‌కత 4) ఢిల్లీ–చెన్నై

113. రూర్కెలా ఉక్కు కర్మాగారం ఎవరి సహకారంతో నిర్మించబడింది?
1) సోవియట్ యూనియన్ 2) ఫ్రాన్స్
3) బ్రిటన్ 4) జర్మనీ

114. భీమ దేనికి ఉపనది?
1) కృష్ణ 2) గోదావరి
3) నర్మద 4) కావేరి

115. పోడు వ్యవసాయాన్ని అస్సాంలో ఏమని పిలుస్తారు?
1) బేవార్ 2) పొడు
3) జూమ్ 4) ఓణమ్

116. రాష్ట్రాల పన్నుల వాటాలను నిర్ణయించే అధికారం రాజ్యాంగపరంగా ఎవరికి ఉంది?
1) ఆర్థిక మంత్రిత్వ శాఖ 2) ఆర్థిక సంఘం
3) ప్రణాళికా సంఘం 4) జాతీయాభివృద్ధి మండలి

117. రాజ్యాంగ అత్యవసర స్థితి ప్రకటన దేనికి దారితీస్తుందనగా
1) రాష్ట్రపతిపాలన గవర్నరు పాలన
2) స్వేచ్ఛ హక్కు తాత్కాలిక రద్దు
3) ఉద్యోగుల జీతాలలో కోత
4) మధ్యంతర ఎన్నికల నిర్వహణ

118. రాజ్యాంగ మౌలిక లక్షణము కానిది ఈ క్రింది వానిలో ఏది?
1) సమాఖ్య 2) లౌకికవాదం
3) న్యాయసమీక్షాధికారం 4) న్యాయస్థాన క్రియాశీలత

119. భిన్నమైనదేదో గుర్తించుము?
1) ప్రణాళికా సంఘం
2) జాతీయాభివృద్ధి మండలి
3) డిప్యూటీ ప్రధానమంత్రి
4) లోక్‌సభ

StudySite.org



StudySite.org StudySite.org

StudySite.org StudySite.org

120. లోక్‌సభ సమావేశానికి అవసరమైన కోరం ఎంత?
1) సభ్యులందరిలో 50 శాతం
2) సభ్యులందరిలో 25 శాతం
3) సభ్యులందరిలో 15 శాతం
4) సభ్యులందరిలో 10 శాతం

121. న్యూట్రాన్లతో థోరియంను పేల్చివేస్తే ఉత్పత్తి అయ్యే అణు ఇంధనం ఏది?
1) కఠినజలం
2) హైడ్రోజన్ సల్ఫైడ్
3) యురేనియం–233
4) భారజలం

122. మే 1999లోనూ, తిరిగి అక్టోబరు 2001లోనూ ఇస్రో పంపిన ఆఐఉజ నౌకలు విదేశీ ఉపగ్రహాలను వాణిజ్యపరంగా రోదసీలో ప్రవేశపెట్టాయి. ఈ క్రింది వానిలో ఏ జంట తప్పుగా పేర్కొన బడింది?
1) PROBA బెల్జియం
2) BIRD జర్మనీ
3) KITSAT దక్షిణ కొరియా
4) TUBSAT ఇటలీ

123. ఈ క్రింది వానిలో అతి తక్కువ కాలం చూలు మోసే జంతువు ఏది?
1) మేక 2) ఆవు
3) గేదె 4) ఒంటె

124. 'సోనిక్ బూమ్' దేనికి సబంధించినది?
1) లేజర్ కిరణాలు 2) రాడారు
3) సూపర్‌సోనిక్ విమానం 4) పరావర్తనం

125. జంతువుల, వృక్షాల శిలాజాల వయస్సును దేనితో కొలుస్తారు?
1) అమోనియా డేటింగ్ 2) కార్బన్ డేటింగ్
3) సల్ఫర్ డేటింగ్ 4) యురేనియం డేటింగ్

126. భూమి చుట్టూ ఒకసారి పరిభ్రమిం చటానికి శని గ్రహానికి ఎంతకాలం పడుతుంది?
1) ఒక సంవత్సరం 2) 12 సంవత్సరాలు
3) 29 సంవత్సరాలు 4) 248 సంవత్సరాలు

127. ఎంత వయస్సు వచ్చాక వెదురు పుష్పిస్తుంది?
1) 30 సంవత్సరాలు 2) 12 సంవత్సరాలు
3) 10 సంవత్సరాలు 4) 48 సంవత్సరాలు

128. పిండి పదార్థాలు ఏ రుచి కలిగి ఉంటాయి?
1) తియ్యదనం 2) చేదు రుచి
3) మింట్ రుచి 4) పులుపు

129. పాలు అంటే ఏమిటి?
1) క్రొవ్వు విస్తరించి వున్న రక్తం
2) క్రొవ్వు విస్తరించి వున్న నీరు
3) నీరు విస్తరించి వున్న క్రొవ్వు
4) నీరు విస్తరించి వున్న చమురు

130. ప్రెజర్ కుక్కర్ వంట చేసే సమయాన్ని బాగా తగ్గిస్తుంది. ఎలా?
1) వేడి చాలా సమంగా విభజింపబడుట వల్ల
2) అత్యధిక ఉష్ణోగ్రత ఆహారాన్ని మెత్తబడేలా చేస్తుంది.
3) కుక్కర్ లోపల మరిగే స్థితి అధికమవటం వల్ల
4) స్టౌ మంట పెద్దదిగా చేయటం వల్ల

131. ఉపరాష్ట్రపతి కృష్ణకాంత్ 19వే 2002న ముగ్గురు ముఖ్యమంత్రుల సమక్షంలో హైదరాబాదులో 'ది సాగా ఆఫ్ హైదరా బాద్ స్ట్రగుల్ ఇన్ ఇండియన్ ఫ్రీడమ్ మూవ్‌మెంట్' అనే పుస్తకాన్ని ఆవిష్కరిం చారు. దాని గ్రంథకర్త(లు) ఎవరు?
1) పి.వి. నరసింహారావు
2) విలాస్‌రావు దేశ్‌ముఖ్
3) వి.హెచ్. దేశాయ్ మరియు సి. సుదర్శన్
4) స్వామి రామానంద తీర్థ

132. ఈ మధ్యనే గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (గెయిల్) 600 కిలోమీటర్ల పొడవు గల గ్యాస్ పైపులైన్ నిర్మాణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ గ్యాస్‌లైను వేటి మధ్య నిర్మించబడిందంటే
1) విశాఖపట్నం–నెల్లూరు
2) గోదావరి బేసిన్–బెంగుళూరు
3) బాంబే హై–నాసిక్
4) విశాఖపట్నం–సికింద్రాబాద్

133. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖామాత్యులు డా. మురళీ మనోహర్ జోషి ఈ క్రింది వానిలో వేనిని నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీగా మార్చబడే అవకాశం ఉందని ఈ మధ్య ప్రకటించారు?
1) ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ
2) రీజినల్ ఇంజనీరింగ్ కాలేజీలు
3) టెక్నలాజికల్ యూనివర్శిటీలు
4) గుర్తించబడిన ఇంజనీరింగ్ కళాశాలలు

134. గోద్రా రైలు హత్యాకాండ, గుజరాత్, మతకలహాల విచారణ సంఘంలో సభ్యులుగా నియమించబడిన జస్టిస్ జి.టి. నానావతికి సంబంధించి ఈ క్రింది విషయాలలో వాస్తవం కానిదేది?
1) ఆయన కర్ణాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు.
2) ఆయన ఒరిస్సా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు.
3) ఆయన 1984 సిక్కు వ్యతిరేక కలహాల విచారణ సంఘంలో సభ్యులుగా పనిచేశారు.
4) ఆయన మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు.

135. జూన్ 2002లో జరిగిన 16 దేశాల శిఖరాగ్ర సమావేశంలో అల్మాటి చార్టర్‌పై సంతకం చేయని దేశం ఏది?
1) థాయ్‌లాండ్ 2) ఇండియా
3) కజకిస్తాన్ 4) పాలస్తీనా

StudySite.org



StudySite.org StudySite.org

StudySite.org StudySite.org

136. యు.ఎస్.ఇ.పి. ఇచ్చే అత్యంత గౌరవప్రదమైన అంతర్జాతీయ పురస్కారం 'ది గ్లోబల్ 500 రోల్ ఆఫ్ ఆనర్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ ఎచీవ్‌మెం ట్'ని జూన్ 2002లో ఎవరికి ప్రదానం చేశారు?
1) భారతదేశంలో రాజస్తాన్
2) చైనాలో గ్వాంగ్‌డాండ్ ప్రావిన్స్
3) గుజరాత్‌లో కచ్ ప్రాంతం
4) పశ్చిమ బెంగాల్‌లో సుందరవనాలు

137. ఒక మంచి భారత క్రికెట్ క్రీడాకారుడు, సుభాష్ గుప్తె. ఈ మధ్యనే మే 2002లో ట్రినిడాడ్‌లో చనిపోయాడు. ఆయన
1) బాట్స్‌మన్
2) లెగ్ స్పిన్నర్
3) ఫాస్ట్ బౌలర్
4) మీడియం ఫాస్ట్ బౌలర్

138. సియోల్‌లో 31 మే 2002న ఫిఫా ప్రపంచ కప్ ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభమ య్యాయని సాధికారికంగా ప్రకటించిందెవరు?
1) దక్షిణ కొరియా అధ్యక్షుడు కిమ్ డా. జంగ్
2) జపాను ప్రధాని జూనిచిరో కోయిజుమా
3) ఫిఫా నూతన అధ్యక్షుడు సెప్ బ్లాటర్
4) ఫ్రెంచి సోకర్ తార జినదైన్ జిదాని

139. గత మూడు దశాబ్దాలుగా అమలు లోవున్న ఫారెన్ ఎక్స్ఛేంజ్ రెగ్యులేషన్ యాక్టు (ఫెరా) స్థానంలో ప్రవేశపెట్టిన చట్టం?
1) ఫారెన్ ఎక్స్ఛేంజ్ సర్వీస్ యాక్ట్ (ఫెసా)
2) ఫారెన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్ (ఫెమా)
3) ఫారెన్ ఎక్స్ఛేంజ్ కంట్రోల్ యాక్ట్ (ఫెకా)
4) ఫారెన్ ఎక్స్ఛేంజ్ డిస్ట్రిబ్యూషన్ యాక్ట్ (ఫెడా)

140. ఈ మధ్యనే ఉత్తర ధృవాన్ని చేరి, రెండు ధృవాలను చేరిన ప్రథమ మహిళా సాహసికురాళ్ళుగా చరిత్ర సృష్టించిన ఇద్దరు మహిళలు ఆన్ డేనియల్ మరియు కెరోలిన్ హామిల్టన్ ఏ దేశస్థులు?
1) ఇంగ్లండ్ 2) కెనడా
3) న్యూజిలాండ్ 4) ఆస్ట్రేలియా

141. ఈ మధ్యనే చనిపోయిన ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన బార్బీ బొమ్మ సృష్టికర్త?
1) జూలియానా మేరీ
2) రూత్ హాండ్లర్
3) మార్గరెట్ కెల్లీ
4) నాన్సీకింగ్

142. కాల్పనిక రచనకు 2002 పులిట్జర్ బహుమతి పొందిన నవల ఈ క్రిందివానిలో ఏది?
1) టాప్ డాగ్ అండర్ డాగ్
2) ఏ నేషన్ ఛాలెంజ్డ్
3) ఎంపైర్ ఫాల్స్
4) గ్రీవ్స్ లీవ్స్

143. బ్రిటన్‌లో ఈ మధ్యనే కాబినెట్ మంత్రి అయిన ప్రథమ నల్ల జాతీయుడు ఈ క్రిందివారిలో ఎవరు?
1) పీటర్ మెండల్‌సన్
2) జోమూర్
3) మార్టిన్ సిక్స్‌స్మిత్
4) పాల్ బోటెంగ్

144. డిసెంబర్ 2002లో ఐదవ ప్రపంచ తెలుగు సమాఖ్య సమావేశం ఏ నగరంలో నిర్వహించబడుతుంది?
1) కౌలాలంపూర్
2) బాంకాక్
3) సింగపూర్
4) మనిలా

145. మే 2002లో ఎవరు 2002 వరల్డ్ ప్రొఫెషనల్ బిలియర్డ్స్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకున్నారు?
1) రస్సెల్ క్రోవ్
2) పీటర్ గిల్‌క్రిస్ట్
3) ధృవ్ సిట్‌వాలా
4) మైక్‌రస్సెల్

146. 1995లో అల్బర్ట్ ఐన్‌స్టిన్ స్థాపించిన పగ్‌వాష్ మూవ్‌మెంట్‌కు ఈ మధ్యనే అధ్యక్షునిగా ఎన్నికైనవారు ఈ క్రిందివారిలో ఎవరు?
1) డాక్టర్ ఎమ్.ఎస్. స్వామినాథన్
2) డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం
3) డాక్టర్ రాజా రామన్న
4) డాక్టర్ ఆర్. చిదంబరం

147. మే 2002లో కాన్ (Cannes) అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో 'గోల్డెన్ పామ్' పురస్కారం పొందిన చలన చిత్రం
1) ది పియానిస్ట్
2) ది టెనెంట్
3) ది మాన్ వితౌట్ ఎ పాస్ట్
4) డివైన్ ఇంటర్వెన్షన్

148. ఈ మధ్యనే నాటోలో చేరిన దేశం ఏది?
1) ఫ్రాన్స్ 2) జర్మనీ
3) రష్యా 4) బ్రిటన్

149. రోలింగ్ స్టోన్ గాయకుడైన పాప్ సంగీత కారుడు, రెండవ ఎలిజబెత్ రాణి చేత యోధుని స్థాయిన (నైట్‌హుడ్) పొందబోవుచున్నవారు
1) ఎల్టన్ జాన్ 2) పాల్ మెక్‌కార్ట్నీ
3) మిక్ జాగర్ 4) శాన్ కాగువాన్

150. జూన్ 2002లో వరల్డ్ కౌన్సిల్ ఆఫ్ రిలిజియన్ లీడర్స్ సమావేశం ఎక్కడ జరిగింది?
1) బాంకాక్ 2) తైపే
3) మనిలా 4) లావోస్



StudySite.org StudySite.org

StudySite.org StudySite.org

## సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1) 2 | 2) 4 | 3) – | 4) 1 | 5) 2 | 6) 2 | 7) 3 | 8) 3 | 9) 2 | 10) 4 |
| 11) 1 | 12) 3 | 13) 2 | 14) 4 | 15) 4 | 16) 1 | 17) 2 | 18) 1 | 19) 1 | 20) 1 |
| 21) 4 | 22) 2 | 23) – | 24) 1 | 25) 3 | 26) 3 | 27) 3 | 28) 1 | 29) – | 30) 3 |
| 31) 3 | 32) 3 | 33) 1 | 34) 3 | 35) 3 | 36) 1 | 37) 1 | 38) 2 | 39) 4 | 40) 2 |
| 41) 3 | 42) 2 | 43) 2 | 44) 1 | 45) 3 | 46) 1 | 47) 1 | 48) 3 | 49) 4 | 50) 1 |
| 51) 2 | 52) 2 | 53) 2 | 54) 1 | 55) 3 | 56) 1 | 57) 2 | 58) 1 | 59) 2 | 60) 2 |
| 61) 4 | 62) 3 | 63) 4 | 64) 3 | 65) 2 | 66) 2 | 67) 1 | 68) 1 | 69) 1 | 70) 2 |
| 71) 1 | 72) 1 | 73) 2 | 74) 4 | 75) 3 | 76) 1 | 77) 1 | 78) 1 | 79) 4 | 80) 3 |
| 81) 2 | 82) 1 | 83) 4 | 84) 1 | 85) 3 | 86) 3 | 87) 2 | 88) 3 | 89) 2 | 90) 1 |
| 91) 3 | 92) 2 | 93) 1 | 94) 3 | 95) 1 | 96) 1 | 97) 4 | 98) 1 | 99) 2 | 100) 3 |
| 101) 2 | 102) 1 | 103) 3 | 104) 3 | 105) 4 | 106) 4 | 107) 2 | 108) 2 | 109) 3 | 110) 3 |
| 111) 2 | 112) 1 | 113) 4 | 114) 1 | 115) 3 | 116) 2 | 117) 2 | 118) 4 | 119) 4 | 120) 4 |
| 121) 3 | 122) 4 | 123) 1 | 124) 3 | 125) 2 | 126) 3 | 127) 1 | 128) 1 | 129) 2 | 130) 3 |
| 131) 3 | 132) 4 | 133) 2 | 134) – | 135) 1 | 136) 2 | 137) 2 | 138) 1 | 139) 2 | 140) 1 |
| 141) 2 | 142) 3 | 143) 3 | 144) 4 | 145) 4 | 146) 1 | 147) 1 | 148) 3 | 149) 3 | 150) 1 |

StudySite.org



StudySite.org StudySite.org

StudySite.org StudySite.org

## వివరణలు

34. భారతదేశంలో హత్యకు గురై చనిపోయిన ఒకే ఒక గవర్నరు జనరల్ వైస్రాయ్ ఎవరు?

జవాబు : మేయో ప్రభువు

వివరణ : లార్డ్ మేయో 1869లో భారతదేశ ప్రతినిధి అయ్యాడు. 1872లో అండమాన్ దీవుల పర్యటన సమయంలో ఖైదీచే హత్యచేయబడ్డాడు. ఇతడు బ్రిటిష్ ఇండియా ఆర్థిక పరిస్థితి దిగజారేటప్పటికి ఆదాయపు పన్ను ఉప్పు పన్ను పెంచాడు. సైనికుల సంఖ్యను తగ్గించడమే కాకుండా సైనిక శాఖ ఖర్చు తగ్గించాడు. ఉన్నత విద్యకంటే, ప్రాథమిక విద్యకు ఇతడు అధిక ప్రాధాన్యం ఇచ్చాడు. అందరికీ అందుబాటులో విద్య ఉండాలనే ఆశయంతో, గ్రామాలలో పాఠశాలలను తెరిపించాడు.

38. బ్రిటిష్ ఇండియా విద్యా విషయానికి సంబంధించిన అతి ముఖ్యమైన వివరణ పత్రం ఏది?

జవాబు : ఛార్లెస్ ఉడ్స్ డిస్పాచ్

వివరణ : 1854లో విద్యా విధానానికి సంబంధించి ఉడ్స్ డిస్పాచ్‌ను బ్రిటీష్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. దీనిలో అనేక ముఖ్య సూచనలున్నాయి. అవి భారతీయులను విద్యావంతులను చేసే బాధ్యత ఆంగ్ల ప్రభుత్వానిది, వార్షిక పాశ్చాత్య విద్యలో ముఖ్యంగా విజ్ఞానశాస్త్రం , తత్వజ్ఞానం, సాంఘిక శాస్త్రాలు బోధించి, కంపెనీలో ఉద్యోగాలు ఇవ్వడానికి తగిన అర్హతలు కల్పించాలి, మొదటి నుంచి అన్ని విషయాలు ఆంగ్ల భాషలోనే బోధించాలని పట్టుబట్టకుండా వారికి మాతృభాషలో కొంత వరకు బోధించి ఆంగ్ల భాష బాగా వచ్చిన తరువాత అన్ని విషయాలు అప్పుడు ఆంగ్లభాషలో బోధించాలి, మాతృభాషలకు కూడా తగిన ప్రోత్సాహం ఇవ్వాలి, ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలు స్థాపించాలి. ఈ విధంగా ఉడ్ అన్ని అంశాలతో కూడిన విద్యా ప్రణాళికను తయారు చేసాడు.

39. ప్రపంచ ప్రఖ్యాతి పొంది, చారిత్రక ప్రాధాన్యత సంతరించుకున్న, దక్షిణ భారతదేశపు కంచు నటరాజ విగ్రహాలను ఎవరి కాలంలో అభివృద్ధి చెంది వర్ధిల్లాయి?

జవాబు : చోళులు

వివరణ : చోళుల కాలంలో నిర్మించిన దేవాలయాలలో తంజావూరు, గంగైకొండచోళపురం, కోడుంబలూరు చిదంబరంలలో నిర్మించిన దేవాలయాలు ముఖ్యమైనది. పెద్ద పెద్ద ప్రాకారాలు, గోపురాలు, చోళ ఆలయాల ముఖ్య లక్షణాలు, వీరి ఆలయాలన్నిటిలో రాజరాజు నిర్మించిన బృహదీశ్వరాలయం చాలా పెద్దది. ఈ ఆలయ గర్భ గృహం మీద విమానం ఎత్తు సుమారు రెండు వందల అడుగులు. ఇంత ఎత్తైన ఆలయ విమానం ఇంకొకటి లేదు. దక్షిణ భారతదేశ ఆలయ వాస్తు సంప్రదాయానికి మకుటాయమానం బృహదీశ్వరాలయం. చోళుల కాలంలో కంచుతో, పంచ లోహాలతో బహుభంగిమలలో దేవతావిగ్రహాలను పోత పోశారు. వీరి విగ్రహాలలో ముఖ్యమైనది నటరాజ విగ్రహం. ఈ విగ్రహం సౌందర్యానికి, భావ వైశిష్ట్యానికి అగ్రగణ్యమైనది.

43. జహంగీర్ చక్రవర్తి దర్బారుకు సర్‌థామస్‌రోను రాయబారిగా పంపింది ఎవరు?

జవాబు : మొదటి జేమ్స్ రాజు

వివరణ : మొఘలుల కాలంలో మొదటిసారిగా ఆంగ్లేయులు జహంగీర్ కాలంలోనే వచ్చారు. కెప్టన్ డబ్ల్యు.హాకిన్స్, సర్ థామస్‌రో జహంగీర్ ఆస్థానంలో చాలా కాలం గడిపారు. ఇతనిని మొదటి జేమ్స్ జహంగీర్ ఆస్థానానికి వర్తక వసతుల కోసం ఒక లేఖనిచ్చి పంపాడు. క్రీ.శ.1608 నుంచి 1611 వరకు ఇతడు ఆస్థానంలో ఉన్నాడు. పోర్చుగీస్ వైరం వల్ల చక్రవర్తి నుంచి ఎటువంటి ప్రయోజనం పొందలేక పోయినా అతని మన్ననలకు, ప్రశంసలకు పాత్రుడైనాడు.

45. ఈ కింది వారిలో ఎవరికి సరళాబెన్ అని మహాత్మాగాంధీ పేరు పెట్టారు?

జవాబు : కేథరీన్ మేరీ హీల్‌మన్

వివరణ : గాంధీ మహాత్ముని ఐరోపా శిష్యురాలు కేథరిన్ మేరీహిల్‌మన్. ఈమె పేరును గాంధీ సరళాబెన్‌గా మార్చారు. ఈమె ఉత్తరప్రదేశ్‌లోని కుమావున్ పర్వత ప్రాంతంలో కౌసాని వద్ద ఆశ్రమం నెలకొల్పారు. రివైనింగ్ అవర్ డైయింగ్ ప్లానెట్ అనే పుస్తకాన్ని రాశారు.

47. థయామిన్ అశేష జనానికి ఏ విధంగా తెలుసు?

జవాబు : విటమిన్ బి$_1$

వివరణ : కార్బోహైడ్రేటుల జీవక్రియలో ప్రధానపాత్ర వహించే కొన్ని ఎంజైముల చర్యలకు విటమిన్ బి$_1$ అవసరం. సహజంగా లభించే అన్ని ఆహార పదార్థాలలోనూ థయామిన్ ఉంటుంది. ఇది ముఖ్యంగా గోధుమ ధాన్యాలలోనూ, వేరుశనగ నూనె గింజలలోనూ ఆవాలు, మాంసం, చేపలు, గుడ్లు, కాయకూరలలోనూ లభిస్తుంది. బియ్యాన్ని ఉడికించే నీటిని (గంజి) బయటకు పారపోసినప్పుడు దానితో పాటు థయామిన్ పోతుంది. థయామిన్ లోపం వల్ల బెరిబెరి వ్యాధి కలుగుతుంది.

49. నల్లమందు నుంచి లభించింది ఏది?

జవాబు : కొకాయిన్

వివరణ : పపాపరేసియే కుటుంబానికి చెందిన పపావర్ సోమ్ని ఫేరమ్ యొక్క అపకవ్వగుళిక ఫలాల నుంచి లేటెక్సు స్రావకంగా లభించేదే నల్లమందు (ఓపియం). యునాని వైద్యులు ఓపియం మందును ఐరోపా, ఇండియాలలో ప్రవేశపెట్టారు. ఓపియం పొడిలో, గోధుమ వర్ణపు గుండ్రని రేణువులు నిరాకార పదార్థాలు, గుళిక బాహ్య చర్మపు మొక్కలు మొదలైనవి ఉంటాయి. కొకాయిన్, మార్ఫిన్‌ను మిథిలేషన్ చేయడం వల్ల లభిస్తుంది. రాంబిక్ స్ఫటికాల రూపంలో నీటిలోను, రసాయన ద్రావణాలైన క్లోరోఫామ్‌లోను కరుగుతుంది. ఓపియం చర్య ముఖ్యంగా దానిలో ఉన్న మార్ఫిన్ అల్కలాయిడ్‌ది. ఓపియంలోను అల్కలాయిడ్స్ మాదక ధర్మాన్ని, ఈ కింది శ్రేణిలో తగ్గుదల క్రమంలో చూపుతాయి.



StudySite.org StudySite.org

StudySite.org StudySite.org

51. దేనిని కృత్రిమ పట్టు అని పిలుస్తారు?
జవాబు : రేయాన్
వివరణ : వస్త్ర పరిశ్రమలో బట్టల నేతకు ఉపయోగపడే పదార్థాలు దారాలు. సహజ దారాలైన పత్తి, జనపనార, ఉన్ని మొదలైన దారాలు చాలా ఉన్నాయి. సహజ లేదా కృత్రిమ దారాలన్నీ పాలిమర్లే. సహజ దారాలలో సెల్యులోజ్ (పాలీ గ్లూకోజ్) ముఖ్యఘటకం. మానవ నిర్మిత దారాలు కృత్రిమ పాలిమర్ల నుంచి ఉత్పన్నమవుతాయి. ఈ పాలిమర్లు సంకలన పాలమెరీకరణం లేదా సంఘటన పాలిమెరికరణం ద్వారా పొందవచ్చు. ఈ పాలిమెరీ కారణాల వల్ల లభించిన రేసిన్లను దారాల ఉత్పత్తికి వాడతారు. పాలిమరును కలనం చేసి ద్రవస్థితిలో ఉన్న పాలిమరును ఒక సచ్ఛిద పాత్ర (వల) నుంచి పంపుట ద్వారా దారాలుగా సగదీయవచ్చు. ఈ వల నుంచి బయటకు వచ్చిన పాలిమరు దారాన్ని వెంటనే చల్లబరిచి రేయాన్ కృత్రిమ దారాన్ని పొందవచ్చు. నైలాన్, డెక్రాన్ దారాలను ఈ పద్ధతిలో తయారు చేస్తారు.

75. భారతదేశంలో జాతీయాదాయాన్ని లెక్కకట్టేది?
జవాబు : కేంద్ర గణాంక సంస్థ
వివరణ : భారతదేశంలో స్వాతంత్ర్యానికి పూర్వం జాతీయాదాయాన్ని మొదటిసారిగా లెక్కించిన వారు దాదాభాయి నౌరోజీ. ఈయన 1868 సంవత్సరానికి సంబంధించిన జాతీయాదాయ అంచనాలు తయారు చేశారు. ఆ తరువాత 1899లో విలియం డిగ్బీ, 1911, 1922, 1931లలో ఎఫ్.షిరాస్, 1921లో షా, కారబట్టా 1925-29, 1931-32 సంవత్సరాలలో వి.కె.ఆర్.వి.రావు, 1931-40లో ఆర్.సి.దేశాయ్‌లు జాతీయాదాయ అంచనాలు వేశారు.

77. భారత రాజ్యాంగంపై అత్యధిక ప్రభావాన్ని చూపింది ఈ కింది వాటిలో ఏది?
జవాబు : 1935 భారత ప్రభుత్వ చట్టం
వివరణ : భారత ప్రజల రాజ్యాంగపరమైన కోరికలను కొంతవరకైనా తీర్చాలన్న ఉద్దేశంతో బ్రిటీష్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అతి పెద్ద రాజ్యాంగ చట్టం 1935 భారత ప్రభుత్వ చట్టం. 1919 సంస్కరణలు రాష్ట్రాలలో ఏర్పరచిన ద్వంద్వ ప్రభుత్వ విధానం కేంద్రంలో ఏర్పరచడానికి 1935 చట్టం అవకాశం కల్పించింది. కేంద్ర, రాష్ట్ర అధికారాలను 3 జాబితాలుగా విభజించారు. 1. ఫెడరల్ జాబితా 2. ప్రావిన్షియల్ జాబితా 3. ఉమ్మడి జాబితా. 1937లో భారతదేశంలో ఫెడరల్ కోర్టు స్థాపితమయ్యింది. పదకొండు ప్రావిన్సులకు గాను, బెంగాల్, బొంబాయి, మద్రాస్, బీహార్, అస్సాం, యునైటెడ్ ప్రావిన్సులలో ద్విసభా విధానాన్ని ప్రవేశపెట్టారు. 1935 చట్టం ప్రకారం కేంద్ర శాసనసభను ఏర్పరిచారు. ఎన్నిక ద్వారా ఏర్పడే ఈ సభకు ఓటర్ల సంఖ్య పదిశాతం పెంచారు. కేంద్ర శాసనసభలో రాజ్యసభ, సమాఖ్య సభ అనే రెండు శాసనసభలు ఏర్పడ్డాయి. రాజ్యసభ సభ్యుల సంఖ్య 260గాను, సమాఖ్యసభ సభ్యుల సంఖ్య 375గాను నిర్ణయించారు. 1935 చట్టం అంతవరకు అమలులో ఉన్న ద్వంద్వ ప్రభుత్వ విధానాన్ని రద్దుచేసి భారతీయులకు స్వయం పాలనావకాశాన్ని కలిగించింది. రాష్ట్రాలకు బదలాయించిన శాఖలను నిర్వహించే మంత్రులు తమ శాసన సభలకు జవాబుదారీగా ఉంటారు.

79. 1999లో జవహర్ రోజ్‌గార్ యోజన ఏ విధంగా పునర్ వ్యవస్థీకరించారు?
జవాబు : జవహర్ గ్రామ సమృద్ధి యోజన
వివరణ : జవహర్ రోజ్‌గార్ యోజనను 1999లో ఏప్రిల్ 1ను పునర్ వ్యవస్థీకరించి జవహర్ గ్రామ సమృద్ధి యోజనగా మార్చారు. గ్రామీణ పేదల జీవన ప్రమాణాలను పెంచడం ఈ పథకం ప్రధాన లక్ష్యం. జెజిఎస్‌వై పథకాన్ని దేశవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయితీలలో ప్రారంభించారు. ఈ పథకానికయ్యే వ్యయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా 75:25 నిష్పత్తిలో భరిస్తాయి. కేంద్ర పాలిత ప్రాంతాలలో అయ్యే వ్యయాన్ని కేంద్రమే భరిస్తుంది. ఈ కార్యక్రమాన్ని పూర్తిగా గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో అమలు పరుస్తారు. రాష్ట్రాలు విడుదల చేసే మ్యాచింగ్ గ్రాంట్లతో పాటు జిల్లా గ్రామీణాభివృద్ధి ఏజెన్సీ ఈ పథకం నిధులను మంజూరు చేస్తుంది.

81. చంద్రగుప్త మౌర్యుడు నందరాజులపై చేసిన తిరుగుబాటు కథాంశంగా కలిగిన గ్రంథం ఏది?
జవాబు : విశాఖదత్తుని ముద్రారాక్షసం
వివరణ : గుప్తుల చరిత్రను వివరించే నాటకాలలో విశాఖదత్తుని ముద్రారాక్షసం ప్రముఖమైనది. ఈ నాటకంలో రాక్షస, చాణుక్యుల ఎత్తుగడలు, చాణుక్యుడు చంద్రగుప్త మౌర్యుని సాయంతో నంద సామ్రాజ్యంను ఏ విధంగా నిర్మూలించెనో వర్ణింపబడింది. ఈ నాటకం నాటి సాంఘిక, ఆర్థిక, మత పరిస్థితులను తెలుసుకొనుటకు బాగా తోడ్పడుతుంది.

83. పూర్వ మీమాంసను వ్యాఖ్యానించినవాడు జైమిని. ఉత్తర మీమాంసను వ్యాఖ్యానించింది ఎవరు?
జవాబు : వ్యాసుడు
వివరణ : ఉపనిషత్తులు వేదం చివరలో ఉంటాయి. దానికి వేదాంగం అని పేరు. శిక్ష, ఛందస్సు, వ్యాకరణం, నిరుక్తకల్ప, జ్యోతిష్య అనేవి వేదాంగాలు. శిక్ష, కల్ప, సూత్రాలలో గృహస్తు విదులు, సామాజిక బాధ్యతలు వివరించడం జరిగింది. నిరుక్త పదాల ఉత్పత్తిని చర్చిస్తుంది. వ్యాకరణం భాషను క్రమపద్ధతిలో అధ్యయనం చేయడానికి ఉపకరిస్తుంది. జ్యోతిష్యం నక్షత్రరాశుల స్థితిగతుల ప్రభావాన్ని తెలియజేస్తుంది. ఛందస్సు వేదమంత్రాల రూపాన్ని వివరిస్తుంది.

87. పెదకోమటి వేమారెడ్డి రాజదర్బారును అలంకరించిన కవి ఎవరు?
జవాబు : శ్రీనాథ సార్వభౌముడు
వివరణ : రెడ్డి రాజులలో అగ్రగణ్యుడైన పెదకోమటి వేమారెడ్డి కొలువు సంస్కృత సరస్వతికి రంగస్థలమైందిస్వయంగా కవియైన కోమటి వేముడు సంగీత చింతామణి, సాహిత్య చింతామణి, సప్తశతీసారటీక, అమరుక కావ్యంపై శృంగార దీపిక అనే వ్యాఖ్యను



StudySite.org StudySite.org

StudySite.org StudySite.org

రచించారు. శ్రీనాథుడు పెదకోమటి వేమారెడ్డి ఆస్థానకవి. అతని విద్యాధికారి. శ్రీనాథుని కాలంలో తెలుగుభాష చరిత్రలో నూతన అధ్యాయం ప్రారంభమైంది. శృంగార నైషదము కాశీఖండం, హరవిలాసం, భీమేశ్వర పురాణము వంటి అనేక కావ్యాలు శ్రీనాథుడు రచించారు.

90. భారత స్వాతంత్రోద్యమ కాలంలో డు ఆర్ డై అనేది ఒక అత్యంత శక్తివంతమైన స్లోగన్ దీనిని సృష్టించింది ఎవరు?

జవాబు : గాంధీజీ

వివరణ : క్రిప్స్ రాయబారం విఫలమవడంతో భారత జాతీయ కాంగ్రెస్ నాయకులలో సర్వత్రా నిరాశ వ్యక్తమైంది. రెండవ ప్రపంచ యుద్ధంలో జపాన్ తూర్పు రంగాన ఘన విజయాలు సాధించి ఆంగ్ల పాలనలో ఉన్న భారత్‌పై దాడులు ప్రారంభించింది. అదే క్రమంగా క్విట్ ఇండియా నినాదానికి దోహదం చేసింది. ఈ తరుణంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆగస్టు 8, 1942లో బొంబాయిలో సమావేశమై క్విట్ ఇండియా ఉద్యమానికి పిలుపు ఇచ్చింది. గాంధీజీ తన ఉపన్యాసాల్ని డు ఆర్ డై స్వాతంత్రమో మరణమో అనే నినాదంతో ముగించారు. దేశవ్యాప్తంగా ఆగస్టు 9న క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభమైంది.

96. ఈ కింది వాటిలో ఏది అత్యధిక లవణమయం?

జవాబు : డెడ్ సముద్రం

వివరణ : భూపరివేష్టిత సముద్రాలలో లవణీయత చాలా ఎక్కువగా ఉంటుంది.దీనిలో నీరు పరిసర సముద్రాల నీటిలో మిళితం చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల ఈ నీటిలో లవణీయత చాలా ఎక్కువ. మధ్యధరా సముద్రం, బాల్టిక్ సముద్రం, ఎర్రసముద్రాలు అన్ని వైపుల నుంచి భూమి ఆవరించి సన్నని ముఖద్వారాలతో ఏర్పడి ఉన్నాయి. ఈ సముద్రాలలో లవణీయత ఎక్కువ. మధ్యధరా సముద్రంలో జిబ్రాల్టర్ జలసంధి వద్ద లవణీయత 36.5 శాతం ఉంది. దీనికి తూర్పున సిరియాతీరం వద్ద 39 శాతం ఉన్నది. నల్ల సముద్రంలో డాన్యూబ్, నీస్టర్, నీఫర్ మొదలైన నదులు ఎక్కువ నీటిని ఈ సముద్రంలో చేరుస్తున్నాయి.

104. భారత దేశంలోని అతి ఎత్తైన పర్వత శిఖరం ఏది?

జవాబు : $K_2$

వివరణ :

## భారతదేశం - ప్రధాన పర్వత శిఖరాలు

| పర్వత శిఖరం | ఎత్తు (మీటర్లలో) |
|---|---|
| కె-2(గాడ్విన్ ఆస్టిన్) | 8611 |
| కాంచన గంగ | 8598 |
| నంద ప్రభాత్ | 8126 |
| గాషేర్ బ్రమ్ | 8068 |
| బ్రాడ్ శిఖరం | 8047 |
| డిస్టెఫిలిల్ సార్ | 7885 |
| మషేర్ బ్రమ్ (E) | 7821 |
| నందాదేవి | 7817 |
| మషేర్ బ్రమ్ (W) | 7806 |
| రాకపోషీ | 7788 |
| కామెట్ | 7756 |
| ససేర్ కాంగ్రీ | 7672 |
| స్కాంగ్ కాంగ్రీ | 7544 |
| సియా కాంగ్రీ | 7422 |
| బదరీనాథ్ శిఖరం (చుకాంబా) | 7338 |
| త్రిశూల్ (పశ్చిమం) | 7138 |
| నున్‌కున్ | 7135 |
| పౌహున్రీ | 7128 |
| కాంగ్టో | 7090 |
| ధూనగిరి | 7066 |

106. నల్లరేగడి ప్రాంతం మిక్కిలిగా గల రాష్ట్రం?

జవాబు : మహారాష్ట్ర

వివరణ : దక్కన్ పీఠభూమిలోని వాయువ్య ప్రాంతంలోని అగ్నిశిలల మీద ఏర్పడినవే నల్లరేగడి నేలలు ఇవి బసాల్ట్ శిలలు శిథిలం కావడం వల్ల ఏర్పడిన నేలలు. ఇవి నల్లగా ఉంటాయి. ఈ నేలలో పత్తి ఎక్కువగా పండుతుంది. అందువల్ల వీటిని పత్తి పండే నల్లరేగడి భూములు అని పిలుస్తారు. ఇందులో తేమ చాలాకాలం నిలవ ఉంటుంది. ఇవి సారవంతమైన నేలలు. ఈ నేల ముఖ్యంగా వర్షపాతం 76 సెం.మీ.లు, తక్కువ ఉష్ణోగ్రత ఉన్న ప్రాంతాలలో ఏర్పడుతుంది. 200 సెం.మీ.ల వర్షపాతం ఉంటే ఈ నేల లాటరైట్ నేలగా మారుతుంది. ఫాస్ఫరస్, కార్బనిక పదార్థాలు ఈ నేలలో తక్కువగా ఉంటాయి.

114. భీమ దేనికి ఉపనది?

జవాబు : కృష్ణ

వివరణ : గోదావరి తరువాత కృష్ణానది దక్షిణ భారతదేశంలో పెద్దనది. ఈ నది పశ్చిమ కనుమలలో మహాబలేశ్వర్ దగ్గర పుట్టింది. ఈ నది మొత్తం పొడవు 1400 కి.మీ.లు ఈ నది పడమర నుంచి తూర్పుగా మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌ల ద్వారా ప్రవహించి హంసలదీవి వద్ద బంగాళాఖాతంలో కలుస్తున్నది. దీని పరివాహక ప్రదేశ విస్తీర్ణం 2,59,000 చ.కి.మీ.లు.

## నదులు - ఉపనదులు

| నదులు | ఉపనదులు |
|---|---|
| గంగ | యమునా, రామ్‌గంగ, గోమతి, ఘగ్ర, గండక్, కోసి, చంబల్, సోన్, బెట్వా, జలంగి,రూప్‌నారాయణ్, మయూరాక్షి, ద్వారకేశ్వర్, ముండేశ్వర్, |
| సోన్ (సువర్ణనది) | మహానంద, బనస్, గోవత్, రిహాండ్, కన్హర్ |
| దామోదర్ | గరి, కొనార్, బరకర్, జమునై, ఘగ్ర, శారదా |



StudySite.org StudySite.org

StudySite.org StudySite.org

| | |
|---|---|
| సింధు | జాస్కర్, ద్రాస్, ఫియోక్, షిగర్, గిల్జిట్ జీలం, చీనాబ్, రావి, బియాస్, సట్లెజ్, కాబుల్ |
| బ్రహ్మపుత్ర | ధన్‌సిరి సంకోష్, రైదాక్, అమొచ్, మనస్, భరేలి సుబన్సిరి, లోహిత్, సుర్మ, తీస్తా |
| గోదావరి | మంజీర, పెన్‌గంగ, ప్రవరా, వైన్‌గంగ, ప్రాణహిత, వార్ధ, ఇంద్రావతి, సీలేరు, కిన్నెరసాని, మానేరు, శబరి, పెంచ్ |
| కృష్ణ | కొయనా, వర్ణ, పంచ్ గంగ, దూద్ గంగ, గటప్రభ, మలప్రభ, భీమ, తుంగభద్ర, మూసి, మున్నేరు, దిండి |
| పెన్నా | చెయ్యేరు, సగిలేరు, జయమంగళి, కుందేరు, చిత్రావతి, హగరి |
| మహానది | సియోనాథ్, హస్‌దేవ్, మాండ్, జోంక్, ఉంగ్, తెల్, బ్రాహ్మిణి, శంక్, దక్షిణ కోయిల్ |
| కావేరి | లక్ష్మణ తీర్థ, కబనీ, సువర్ణావతి, భవాని, అమరావతి, హేమావతి, షిమ్సు, ఆర్కావతి |
| నర్మదా | బార్నెత్, బంజర్, హిరన్, ధుది, కుంది, షేర్, కోలర్, షక్కర్, అర్సాంగ్ |
| తపతి | పూర్ణ, పత్కీ, గిర్నా, పంజర్, గంజాల్, బెతుల్, పలేర్, బోరీ |

116. రాష్ట్రాల పన్నుల వాటాలను నిర్ణయించే అధికారం రాజ్యాంగ పరంగా ఎవరికి ఉంది?

జవాబు : ఆర్థిక సంఘం

వివరణ : రాజ్యాంగంలోని 280వ ప్రకరణను అనుసరించి రాష్ట్రపతి ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేస్తాడు. ఆర్థిక సంఘం ముఖ్య విధులు కేంద్ర రాష్ట్ర ఆదాయ వనరుల పంపిణీకి సంబంధించి రాష్ట్రపతికి సిఫారసులు చేయడం, రాష్ట్ర ప్రభుత్వాలకు భారత సంఘటిత నిధి నుంచి ఏటాయించవలసిన సహాయక గ్రాంట్ల కోసం మార్గదర్శక సూత్రాలను రూపొందించుట, ఆర్థిక సుస్థిరత కోసం రాష్ట్రపతి సూచించిన ఏ ఇతర అంశంపైన అయినా ఆయనకు సలహాలను ఇవ్వడం, కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలకు సంబంధించిన ఆర్థిక ఒప్పందాల కొనసాగింపునకు లేదా సవరణలకు సంబంధించి సిఫారసులు చేయడం మొదలైనవి.

120. లోక్‌సభ సమావేశానికి అవసరమైన కోరం ఎంత?

జవాబు : సభ్యులందరిలో 10 శాతం

వివరణ : లోక్‌సభ సభ్యుల మొత్తం సంఖ్యలో 10వ వంతు సమావేశంలో ఉన్నట్లైతే సభా కార్యక్రమాలు నిర్వహిస్తారు. 42వ రాజ్యాంగ వసరణ చట్టం (1976) ద్వారా కోరంను నిర్ణయించడానికి పార్లమెంటుకే అధికారం ఇవ్వడం జరిగింది. కానీ, 44వ రాజ్యాంగ సవరణ (1978) ద్వారా ఈ అధికారాన్ని రద్దు చేశారు. ప్రస్తుతం పూర్వం వలె 1/10 కనిష్ట సంఖ్య కోరంగా చెలామణి అవుతుంది. ఎప్పుడైనా సభలో కోరం లేకపోతే అంటే హాజరు కావసిన సభ్యుల కనీసం సంఖ్య హాజరుకాకపోతే స్పీకర్ సమావేశాన్ని తాత్కాలికంగా వాయిదా వేయవచ్చు లేదా తాత్కాలికంగా నిలుపుదల చేయవచ్చు.

123. ఈ కింది వాటిలో అతి తక్కువ కాలం చూలు మోసే జంతువు ఏది?

జవాబు : మేక

వివరణ :

## వివిధ జంతువుల గర్భావది కాలం

| జంతువు | గర్భావది |
|---|---|
| ఆవు | 280 రోజులు |
| గేదె | 316+5 రోజులు |
| మేక | 149 రోజులు |
| గొర్రె | 147+3 రోజులు |
| పంది | 112 – 120 రోజులు |
| ఒంటె | 365 – 400 రోజులు |
| ఏనుగు | 600 రోజులు (20 నెలలు) |
| గుర్రం | 336 రోజులు |
| పిల్లి, కుక్క | 60 రోజులు |
| ఎలుక | 15 – 20 రోజులు |
| కుందేలు | 22 రోజులు |
| రీషస్ కోతి | 146–180 రోజులు |
| సింహం | 105–113 రోజులు |
| మనిషి | 280 రోజులు |

130. ప్రెజర్ కుక్కర్ వంట చేసే సమయాన్ని బాగా తగ్గిస్తుంది. ఏ విధంగా?

జవాబు : కుక్కర్ లోపల మరిగేస్థితి అధికమవటం వల్ల

వివరణ : పీడనాన్ని పెంచినట్లయితే నీటి మరుగు ఉష్ణోగ్రత పెరుగుతుంది. ఇదే ప్రెషర్‌కుక్కర్ పనిచేసే సూత్రం. ప్రెషరు కుక్కరు అల్యూమినియంతో లేదా స్టెయిన్‌లెస్ స్టీల్‌తో గాని చేసిన దళసరి పాత్ర. దానికి రబ్బరు గాస్కట్ కలిగిన మూత అమర్చబడి ఉంటుంది. ఈ మూత మధ్యలో పై భాగానికి ఒక వాల్వు అమర్చబడి ఉంటుంది. ఈ వాల్వును మూయడానికి ఒక బరువు ఉంచుతారు. రబ్బరు గాస్కెట్ నీటి ఆవిరిని బయటకు పోనివ్వనందువల్ల లోపల పీడనం పెరగుతుంది. మరీ ఎక్కువ పీడనం ఏర్పడితే నీటి ఆవిరి బరువైన వాల్వు గుండా బయటకు పోతుంది. ప్రెషర్ కుక్కర్ లోపల ఉష్ణోగ్రత $120^0$ దాకా పెరగటం వల్ల ఇంధనం కాలం కూడా పొదుపు అవుతాయి. ఎత్తయిన పర్వతాల మీద వాతావరణ పీడనం బాగా ఎక్కువగా ఉంటుంది.



StudySite.org StudySite.org